

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 5 మే 2025 | 8 పేజీలు

శాంతి భద్రతలకు సహకరించండి:ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా ప్రజలందరూ శాంతిభద్రతలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కోరారు. అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలియజేశారు. అపరిచితులను గుడ్డిగా నమ్మవద్దు, వారి వివరాలు సరిగ్గా తెలుసుకోండి, అవసరమైతే పోలీసులకు తెలియజేయండి. మీ విలువైన వస్తువులు, నగలు, డబ్బు, ముఖ్యమైన పత్రాలను సురక్షిత మైన స్థలంలో ఉంచండి. వాటి గురించి అందరికీ చెప్ప కండి. గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఇమెయిల్‌ల పట్ల జాగ్రత్త వహించండి. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించండి. మీ ప్రాంతంలో శాంతిభద్రతలు నెలకొనేలా పోలీసులకు సహకరించండి. ఎటువంటి గొడవలు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దు. మీ పిల్లలను తీసుకొని సరదాగా తీర్థయాత్రలకు విహారయాత్రలకు వెళ్ల డం పరిపాటి. కానీ తాళం వేసి ఉండే ఇళ్లే లక్ష్యంగా దొం గలు విరుచుకుపడతారు. సాధారణ రోజులతో పోల్చితే ఎేసవి కాలంలోనే ఇళ్లలో దొంగతనాలు అధికంగా జరుగుతుంటాయి. ఇలాంటి దొంగతనాలను నివారించేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మీ సహకారం మాకు ఎంతో ముఖ్యం అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

కడపలో ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో భారీ లాంగ్ మార్చ్

- కుల మతాలకు అతీతంగా భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వక్ఫ్ చట్టాన్ని రద్దు చేసేంతవరకు వైసీపీ తరఫున పోరాటాలు సాగిస్తామని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హెచ్చరించారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వారి ఆధ్వర్యంలో వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా లాంగ్ మార్చ్ ఆదివారం కడపలో నిర్వహించింది. గౌస్ నగర్ నుండి మాసాపేట సర్కిల్, పెద్ద దర్గా సివిలింగం బీడీ ఫ్యాక్టరీ అల్మాస్పేట్ సర్కిల్, చిలకల బావి మట్టి పెద్దపులి రెండవ గాంధీ బొమ్మ, ఒకటవ గాంధీ బొమ్మ, పొట్టి శ్రీరాములు సర్కిల్ సెవెన్ రోడ్స్ సర్కిల్ వరకు లాంగ్ మార్చ్ సాగింది. అక్కడ నిర్వహించిన సభను ఉద్దేశించి కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష మాట్లాడుతూ వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. లోక్సభ, రాజ్యసభలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకించామన్నారు. చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని సవరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముస్లిం ప్రజలకు ఎల్లప్పుడూ వైసిపి అండగా ఉంటుందన్నారు. యాంటీ కాన్స్టిట్యూషనల్, యాంటీ నేషనల్, యాంటీ సెక్యులర్ ఈ బిల్లు అన్నారు. కాబట్టి మనస్ఫూర్తిగా ముందుకు వచ్చి మేము ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఈ పోరాటం

అదుపులేని వేగం.. ఆయువు పణం

మైనర్లు శృతి మించుతున్నారు. బైకులు చేత పట్టుకుని హీరో ఇజం ప్రదర్శిస్తున్నారు.వేగంగా దూసుకుపోతూ ప్రాణాలతో చలగాటం ఆడుకుంటున్నారు. మైనర్లు ద్విచక్ర వాహనం నడపవద్దని నిబంధనలు ఉన్నా తల్లిదండ్రులను బురిడీ కొట్టించి, పోలీసులకు మస్కా కొట్టి లైసెన్స్ లేకుండా ఎంచక్కా రోడ్లపై బైకులతో షికారు చేస్తున్నారు. మధ్యతరగతి,ఉన్నత వర్గాల కుటుంబాలకు చెందిన పిల్లల్లో ఈ పోకడ ఎక్కువగా కనిపిస్తోంది. కళాశాలలకు బైకులతో వెళ్లడం స్టేటస్ సింబల్ గా మారిన నేపథ్యంలో వాటి నుంచి ఎదురయ్యే ప్రమాదాలను మాత్రం విస్మరిస్తున్నారు.బైక్ వ్యామోహంలో పడి బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారు.హైవే రోడ్లపై స్నేహితులతో కలిసి స్పీడ్ రేసింగ్‌తో బైకులు నడపడం వల్ల జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు. ఒకవైపు పోలీసులు వాహనాలు తనిఖీ చేసి మైనర్ల పై కేసులు నమోదు చేస్తున్న మరోవైపు వారికి బురిడీ కొట్టించి ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. మరికొందరు తల్లిదండ్రులు మైనర్లకే వాహనాలు చేతికి ఇచ్చి ప్రోత్సహించడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

- విశాలాంధ్ర-రాజంపేట

- ద్విచక్ర వాహనాలపై టీనేజర్ల హల్చల్
- ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్లపైనే
- స్నేహితులతో కలిసి స్పీడ్ రేసింగ్
- పర్యవేక్షించని తల్లిదండ్రులు..
- పట్టించుకోని పోలీసులు..

ద్విచక్ర వాహనాలపై భూ చక్రాలుగా గిర్రు, గిర్రునా టీనేజర్లు తిరుగుతున్నారు. రోడ్లపై చక్కర్లు కొడుతున్న టీనేజర్లను చూసేవాళ్లకు ఒళ్ళు గగర్లు పొడిచే పరిస్థితి! ఈ సాహస కృత్యాలు పట్టణంలోని పలు ప్రాంతాలలో నిత్యకృతంగా మారాయని ప్రజలు పేర్కొంటున్నారు. మెరుపు ఎేగం విద్యార్థుల సొంతం కావాలి. అది చదువుల్లోనూ.. పాఠశాల, కళాశాల స్థాయిలో ప్రతిబింబించాలి. కాదంటే క్రీడల్లో చూపించాలి తప్ప.. నడిరోడ్డుపై వెర్రెక్కిన బైక్ రైడింగ్ తో కాదు! అదుపు తప్పితే ప్రాణాలకే ప్రాణాదమనే విషయాన్ని గుర్తించాలి. రెండవ కువైట్‌గా పిలవబడే రాజంపేట పట్టణంలో అనేకమంది మైనర్లు లక్షల రూపాయల విలువ చేసే స్పోర్ట్స్ బైక్ లపై రయ్, రయ్ మంటూ దూసుకుపోతున్నారు. ఉదయం లేచిన మొదలు రాత్రి వరకు రోడ్లపై నిర్భయంగా హల్ చల్ చేస్తున్నారు. శని, ఆదివారాలలో అయితే మరి ఎక్కువ. వీకెండ్ వచ్చిందంటే చాలు గల్లీలలో, బైపాస్ లల్లో మైనర్లే ఎక్కువగా వాహనాలు చేతులు తీసుకొని కనిపిస్తుంటారు. జేబులో డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా చిన్న భయం కూడా లేకుండా టీములుగా ఏర్పడి కొందరు మైనర్లు రేసింగ్ లకు దిగుతున్నట్లు వినికిడి. ఈ పరిస్థితికి కారణం తల్లిదండ్రులకు వారిపై పట్టింపు లేకపోవడమే అనేది విస్పష్టం.

గోదాములో షార్ట్ సర్క్యూట్

విశాలాంధ్ర-వాల్మీకిపురం: మండలంలోని చింతపర్తికి చెందిన వ్యాపారస్థుడు బొంతల వెంకటేష్ శెట్టికి సంబంధించిన గోదాములో ఆదివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి గోదాములోని అంగడి ముడి సరుకులు కాలి బూడదయ్యాయి. వెంకటేష్ శెట్టి చింతపర్తిలో వాసవీ సూపర్ మార్కెట్ ను నిర్వహిస్తున్నాడు. ఇందుకు సంబంధించిన

గ్రామీణ రహదారులకు మహర్దశ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి నియోజకవర్గంలో గ్రామీణ రహదారులకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ రానున్నట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్‌ను సుమారు 12.06 కోట్లతో రాయచోటి నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో పాడైపోయిన వివిధ రహదారుల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని కోరారు. ఇందులో భాగంగా చిన్నమండెం మండలంలో రాయచోటి - మదనపల్లి రహదారి నుండి సద్దల గుట్టపల్లికి 01కిలోమీటర్, రాయచోటి-మదనపల్లి రహదారి నుండి రెడ్డివారి పల్లికి 1.5కిలోమీటర్ల రాయచోటి మండలంలో మాధవరం నుండి మధ్య వాండ్లపల్లి కి 3.5 కిలోమీటర్ల, రాయచోటి మాసాపేట - కాటిమాయకుంట రహదారి నుండి అడ్డు వాండ్లపల్లికి 1.91కిలోమీటర్ల , గాలివీడు మండలంలో ఆర్కే రోడ్డు నుండి గోపనపల్లి మీదుగా కేజీ రోడ్డుకు 4.51కిలోమీటర్ల రహదారి, లక్కిరెడ్డిపల్లి మండలంలో ఆర్వీ రోడ్డు నుండి ఈడిగపల్లి వరకు 3.41కిలోమీటర్ల రహదారి, రామాపురం మండలంలో ఆర్వీ రోడ్డు నుండి ఏకిలపల్లి కి 01కిలోమీటర్, సంబేపల్లి మండలంలో సి కె రోడ్డు నుండి దిన్నేపల్లికి 2.8కిలోమీటర్ల, సంబేపల్లి సికె రోడ్డు నుండి పీజీ పల్లి మీదుగా శెట్టిపల్లి రోడ్డుకు 5.53కిలోమీటర్ల, సంబేపల్లి సికె రోడ్డు నుండి దేవళంపేట వరకు 02 కిలోమీటర్ల, చిన్నమండెం మండలంలో చిన్నమండెం -కాలిబండ రహదారి నుండి చిన్న రాజుపల్లికి 03కిలోమీటర్ల రహదారులను, నియోజకవర్గ మొత్తంలో 11రహదారులను 27.16కిలోమీటర్ల రహదారులను సుమారు 12.06కోట్ల రూపాయలతో నిర్మించాలని పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరును కోరారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ. గ్రామీణ రహదారుల పునరుద్ధరణ, నిర్మాణంలో భాగంగా నాబార్డ్ బ్యాంకు 2024-25వ సంవత్సరానికి గాను 30వ విడతలో భాగంగా రాయచోటి నియోజకవర్గంలోని వివిధ రహదారుల పునరుద్ధరణ, నిర్మాణానికి

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 05న సోమవారం ఉదయం 10గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా మీకోసం. ఏపీ. గోవ్. ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు

కడపలో ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో భారీ లాంగ్ మార్చ్

మొదటి పేజీ తరువాయి

చేస్తున్నామన్నారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం మరి ఇన్ని కోట్ల మంది యొక్క మనో భావాలు గుర్తించాలి, గమనించాలి అన్నారు. ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవా లని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామ న్నారు. ఈ సవరణ బిల్లులో అత్యంత అన్యాయమైన అంశాలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డుకు పూర్తిగా హక్కులు తొలగిస్తూ కలెక్టర్ కు హక్కులు ఇచ్చారన్నారు. ఇది ఎంతవరకు న్యాయం అని ప్రశ్నిస్తున్నామ న్నారు. వక్ఫ్ బోర్డు యొక్క కౌన్సిల్ కమిటీ యొక్క సంఖ్యను తగ్గించి, తగ్గించిన కమిటీ సంఖ్యలో కూడా ఇద్దరు ముస్లిమేతరులను దాంట్లో పెట్టాలని ఈ బిల్లులో నిబంధన తీసుకువచ్చారన్నారు. ఎంతవరకు ఇటువంటి అంశాలు న్యాయం అని చెప్పి మేము కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. తక్షణం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటాలు సాగిస్తామని హెచ్చరించారు. ఈ చట్టం రద్దుకు ఎవరు ఎలాంటి కార్యక్రమాలు చేసినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి, వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు,ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు నాయకులు, ముస్లిం జేఏసీ నాయకులు, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు, ముస్లింలు, మహిళలు, పార్టీలకు అతీతంగా పెద్దఎత్తున ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

తహసిల్దార్ తీరుపై నిరసన పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-రామసముద్రం: తహసిల్దార్ తీరుపై నిరసన కార్యక్రమం పోస్టర్లను ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం వద్ద రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు సమతా సైనిక్ దళ్ సభ్యులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అర్హత ఉండి ఎంతోమంది రైతులు పాసుపుస్తకాల కోసం నిత్యం రామసముద్రం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం ఐదవ తేదీ స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ తీరుకు వ్యతిరేకంగా మండల రైతులు నిరసన కార్యక్రమం తెలియజేస్తున్నట్లు తెలిపారు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చలపతి నాయుడు సమతా సైనిక్ దళ్ జయరాజ్ బాలాజీ నారాయణస్వామి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

అదుపు లేని వేగం.. ఆయువు పణం.!

మొదటి పేజీ తరువాయి

బైక్‌పై ముగ్గురు, నలుగురు

ఇద్దరు వెళ్లాల్సిన బైక్‌లపై ముగ్గురు, నలుగురు కూర్చొని దూసుకుపోతున్నారు.ట్రాఫిక్ పోలీసులు సైతం ఆ వేగాన్ని చూస్తూ ఉండిపోవాల్సిందే! ఈ అతివేగంతో రోడ్డు ప్రమాదాలకు గురైతే ప్రాణాల మీదికి వస్తుందనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించాలి. కనీసం డ్రైవింగ్ లైసెన్స్ పొందే వయస్సు రాకముందే పెద్ద పెద్ద ఖరీదైన బైక్ లతాళాలు చేతిలో పెట్టడం సబబు కాదు అని గ్రహించాలి.అంతేకాదు తమ పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారు.. రోజు ఉదయాన్నే, సాయంత్రం ఎక్కడికి వెళుతున్నారనే దానిపై పర్యవేక్షణ ఉంచాలి. తద్వారా విద్యార్థుల సమయం వృధా కాకుండా చూడొచ్చు.ట్రాఫిక్, సివిల్ పోలీసులు, ఆర్టీవో అధికారులు సైతం పర్యవేక్షణ మరింత పెంచాలి. పట్టణంలో సిసి కెమెరాల సమాచారాన్ని క్రోడీకరించి ఈ తరహా బైక్ రైడింగ్ చేస్తున్న మైనర్లను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలి. వారి భవితను పరిరక్షించాలి.

ట్రాఫిక్‌లో తస్మాత్ జాగ్రత్త

సుమారు లక్షకు పైగా జనాభ కలిగిన రాజంపేట పట్టణంలో ఉదయం 6గంటల నుంచి రాత్రి 9గంటల వరకు రోడ్లు రద్దీగా ఉంటాయి. మార్కెట్, షోరూములు, వ్యాపార సంస్థలు, వాణిజ్య సముదాయాలు ఉండడంతో పట్టణానికి వాహనాల తాకిడి అధికంగా ఉంటుంది. ట్రాఫిక్ నడుమ మై సర్లు బైకులపై తిరగడం అంతా శ్రేయస్కరం కాదు. రేసింగ్ క్రమంలో మీరు ఒకరి బైక్ ను మరొకరు చేజింగ్ చేసేందుకు ప్రయత్నిస్తుం టారు. ఈ క్రమంలో భారీ వాహనాల బారిన పడితే జీవితం చేజారుతుందని గ్రహించాలి.

తల్లిబిడ్డ అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-రామసముద్రం: తల్లి బిడ్డ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు రామసముద్రం ఎస్సై రవికుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కమ్మవారి పల్లి పంచాయతీ ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ భార్య గాయత్రి కుమారుడు అఖిల్ గడచిన శనివారం నుండి కనపడలేదని భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపాడు.

వైభవంగా అమ్మవారి వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని మానేవారి పల్లి పంచాయతీ చిన్నపల్లి గ్రామంలో వెలసిన కాటేరమ్మ నాలుగో సంవత్సరం వార్షికోత్సవాలు శనివారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి ఆలయ అర్చకులు అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు అర్చనలు చేశారు చిన్నపల్లి గ్రామానికి చెందిన కెంపన్న గారి కుటుంబం ఉభయ దారులుగా వ్యవహరించారు ఆదివారం భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్య లో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

తొలకరి కురిసింది అడవి జాజి పూలు ఇరగ పూశాయి



విశాలాంధ్ర-రామాపురం: మండలంలో వ్యాపించి ఉన్న పాలకొండలో మే మొదటి వారంలో తొలకరి వర్షాలు కురియడంతో అడవి జాజిపూలు ఇరు గ కుశాయి వర్షాకాలానికి ముందు కురిసే తొలకరి వర్షానికి అడవి జాజి పూలు పూస్తూ ఉంటాయి. గువ్వల చెరువు ఘాట్ రోడ్లు ప్రయాణించే ప్రయాణికులు చూపరులను అలరిస్తూ పాలకొండల అందాలను వీరజిమతో దర్శనమిస్తున్నాయి.

కరాటే పిల్లల కష్టంపై హుటాహుటిన స్పందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు హైస్కూల్ మైదానంలో కరాటే వ్యాయామం చేసుకునేందుకు అనుమతించాలని హెడ్మాస్టర్ కు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. అనుమతిస్తామని బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అన్నారు. కరాటే పిల్లల కష్టాలు అన్నవార్త విశాలాంధ్ర పేపర్లో చూసి స్పందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాఠశాల మైదానంలో ప్రజల వాకింగ్ కు సుగమం కరాటే విద్యార్థులు తల్లితండ్రులు ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

అమరావతికి మసి పూసి మారేడు కాయ చేసిన మోదీ: సిపిఐ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: భారత ప్రధాని నరేంద్రమోదీ అమరావతికి మసిపూసి మారేడు కాయ చేశాడని సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ తీవ్రంగా విమ ర్శించారు. ఆదివారం ఉదయం సిపిఐ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సిపిఐ పుల్లం పేట మండల కార్యదర్శి రాజబోయిన సెల్వం కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి పునర్నాణానికి మే 2న శంఖుస్థాపన చేశారు. పది సంవత్సరాల క్రితం 2015 అక్టోబర్ 22న మోదీ అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఇప్పటికి ఏమీ ఒరగబెట్టారని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేందుకే శంకుస్థాపన చేపట్టారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి అయినా ప్రయోజనం లేదన్నారు.ప్రత్యేక హోదా గ్రాంటు లేదన్నారు. రాజధాని అప్పుల భారం ప్రభుత్వంపై పడుతుందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి 15వేల కోట్ల రూపాయల అప్పులో 10శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం భాధ్యత తీసుకోగా మిగిలిన 13.500 కోట్ల రూపాయల భారం ప్రభుత్వంపైనే పడుతుందన్నారు. ప్రత్యేక హోదా సాధించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. ప్రత్యేక హోదాపై ప్రధాని ముందు ఇద్దరూ నోరు మెదపలేక పోయారని విమర్శించారు. సరోజమ్మ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సహాయ కార్యదర్శి తుమ్మల కృష్ణచైతన్య, కార్యవర్గ సభ్యులు పోకూరు మురళి, దార్ల రాజశేఖర్, నాగమ్మ, పాల్గొన్నారు.

ఆత్మీయ మిత్రునికి అభిమాన మిత్రులు ఘన సత్కారం



విశాలాంధ్ర-అట్లూరు: ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా మంచూరు సూర్య నారాయణరెడ్డి ఎన్నికైన సందర్భంగా ప్రముఖ రైల్వేక్లాస్ వన్ కాంట్రాక్టర్స్ ఆత్మీయ మిత్రులు, స్నేహితులు, అధికారులు ఘనంగా శుభాకాంక్షలు తెలుపుతూ బొకేలు ఇచ్చి శాలువాలతో బెంగళూరు మంచూరు కార్యాలయంలోఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన మిత్రులు మాట్లాడుతూ మా మిత్రుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి మరెన్నో అధికార బాధ్యతలు వహించాలని ఆ భగవంతున్ని ఆశిస్తున్నామని శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నన్ను ఎన్నుకోవడం నాపై నమ్మకాన్ని ఉంచి ఈ బాధ్యతలు అప్పజెప్పడం మరింత బాధ్యతగా భావిస్తున్నానని మును ముందు రైతుల యొక్క సంక్షేమం అభివృద్ధికి పాటుపడతానని ఈ అవకాశం ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలపడం జరిగింది. ప్రముఖ రైల్వేక్లాస్ వన్ కాంట్రాక్టర్స్ అట్లూరు మండల సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఎంవివి శంకర్, ఎన్ గిరి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు ఆరవ శ్రీనివాసులు రెడ్డి, రమేష్ రెడ్డి తదితర కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న టీడీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-రాయచోటి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని, 2014లో అమరావతి పేరు చెప్పి లక్షల కోట్లు అప్పులు చేసి కనీసం పునాది కూడా వేయకుండా మళ్ళీ లక్షల కోట్లు దండుకోవడానికి సిద్ధమయ్యారని రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ అన్నారు. వైయస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆనాడు నరేంద్ర మోడీని పిలిపించి భూమి పూజ చేసి అమరావతిని భ్రమరావతిగా మార్చి సింగపూర్ కడుతున్నాము జపాన్ కడుతున్నాము అని ప్రజలకు మాయమాటలు చెప్పి ఐదేళ్ల కాలం కడుకొని ఇప్పుడు మళ్ళీ అమరావతి పేరుతో లక్షల కోట్లు దండుకోవడానికి సిద్ధమైయారని అన్నారు. చంద్రబాబు నాయుడు మోడీనే కాదు రాష్ట్ర ప్రజలను మళ్ళీ మోసం చేస్తున్నాడని తెలిపారు. ఇకనైనా దప్పు కొట్టడం మానేసి నిజాలు ప్రజలకు మీరే తెలియజేస్తే భవిష్యత్తులో మీ మీద కొంచమైన ప్రజలకు నమ్మకం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు శివశంకర యాదవ్, బుజ్జిబాబు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం నుండి పాలనాపరమైన అనుమతులు లభించినట్లుగా మంత్రి పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గంలో నాబార్ బ్యాంకు ద్వారా గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద 4.16 కోట్ల రూపాయలు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 2.09 కోట్ల నిధులు మొత్తం 06.25 కోట్లతో వివిధ నిర్మాణాలను చేపట్టనున్నట్లుగా పేర్కొన్నారు. రాయచోటి మండలంలో మాధవరం నుండి మధ్య వాండ్లపల్లి కి 3.5 కిలోమీటర్ల రహదారి, సంబేపల్లి మండలంలో శెట్టిపల్లి నుండి తిమ్మక్క గారి పల్లి మీదుగా పెద్దబిడికి వరకు 2.87కిలోమీటర్ల రహదారుల నిర్మాణాన్ని వెంటనే చేపట్టనున్నట్లుగా మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామీణ రహదారులకు మహర్దశ వచ్చినట్లుగా మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణంతో గ్రామాలలోని రైతులకు ఎంతో లబ్ధి చేకూరనుందని అన్నారు.

గోదాములో షార్ట్ సర్క్యూట్

మొదటి పేజీ తరువాయి

ముడి సరుకులను చింతపర్తి డీఎస్‌పీవీధిలోని ఓ పాత గోదాములో నిల్వ చేశాడు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆదివారం ఉదయం ఉన్నట్టుండి మంటలు చెలరేగాయి. అప్పటికే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే గోదాములోని దాదాపు రూ.7 లక్షల ముడి సరుకుల కాలి బూడిదైపోయాయని బాధితుడు వాపోయాడు. స్థానిక పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మొదటి పేజీ తరువాయి

ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, బ్రహ్మంగారి ఆల య ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తో కలిసి ఆలయంలో జరిగిన అభివృద్ధి పనులను ఆదివారం వేద పండితుల మధ్య అభివృద్ధి పనులను ప్రారంభించారు భక్తులు కొరకు మూడు సంవత్సరాలలో ఎంసిజిఎఫ్ నిధుల తో మూడు కోట్ల 41లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించారు కళ్యాణ మండపం 98లక్షల రూపాయలు మఠం ప్రాకారపు నిర్మాణం1,25,00 లక్షల రూపా యలు టిటిడి సదనము ముందు సి సిఫ్లో రీంగ్47,00 లక్షల రూపాయలు పోలేరమ్మ గుడి టాయిలెట్ బ్లాక్ 42, లక్షల రూపా యలు పోలేరమ్మగుడి వద్దఫ్లోరీంగ్,29 లక్షల రూపాయలతో మొత్తం 3,41, లక్షల రూపాయలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు కొంత దాతలు సహాయంతో పోలేరమ్మ గుడి వద్ద వాటర్ ట్యాంక్

నిర్మాణం పోలేరమ్మ గుడి విశ్రాంతి రేకుల షెడ్డు పోలేరమ్మ గుడి వద్ద దేవస్థానం కా ర్యాలయం పోలేరమ్మ గుడి వద్ద ప్రాంగ ణాల్లో రేకుల షెడ్డు నిర్మాణపోలేరమ్మ గుడి వద్ద రథ రేకుల షెడ్డు నిర్మాణం భక్తులకు క్యూ లైన్ చేయడం జరిగిందన్నారు ఆల యంలో ఇంకా కొన్ని అభివృద్ధి పనులకు చేసే పనులు ఉన్నాయని నూతనంగా డా ర్మెంటరీ వెనుక భాగములో ఫ్లోరీంగ్ 7,10 లక్షల రూపాయలతో నూతనంగా పుస్తకాల మరియు లడ్డు విక్రయ కేంద్రాలను 4,20 లక్షల రూపాయలు రథముకు నూతనంగా రేకుల షెడ్డు7,75 లక్షల రూపాయలు ప్రపోజల్‌ను పంపించడం జరిగిందని మొత్తం ఈ పనులకు19,05 లక్షల రూపా యలు ఖర్చు అవుతుందన్నారు అభివృద్ధి కోసం ఆలయ ఫిట్ పర్సన్ చాలా సమస్యలు ఎదుర్కొని పనులు చేశారని వారిని అభినందించడం జరిగిందని ఆయన తెలిపారు అదేవిధంగా జరగబోయే రోజుల్లో బ్రహ్మంగారిమటాన్ని మాడవీధుల్లో పాత రూములను తొలగించి నూతనంగా రూములు ఏర్పాటు చేస్తామని భక్తుల కోసం ప్రత్యేకంగా వసతులు కోసం రిస్కు తప్పదు అన్నారు అదేవిధంగా భక్తుల కోసం బస్ షెల్టర్ 10 లక్షలు రూపాయలతో నిర్మాణం రేకుల షెడ్డు చేస్తామన్నారు అదేవిధంగా దేవస్థానం భూముల్లో ఎవరైనా ఆక్రమణ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్, ఈశ్వర య్య ఆచారి దిగవంత మఠాధిపతులు కుమారులు, ఆలయ వేద పండితులు అర్చకులు తెలుగుదేశం పార్టీ, మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యల్లటూరి సాంబశివారెడ్డి, టిడిపి యువ నాయకులు, కానాల మల్లికార్జునరెడ్డి పూజ శివ యాదవ్ మన్యం నాగేశ్వర్ రెడ్డి సర్పంచ్ భర్త వేమిరెడ్డి ముని రెడ్డి, తెలుగుదేశం సీనియర్ నేత మల్లెపల్లె సర్పంచ్ భర్త చిలమల నారాయణ యాదవ్, నరసన్న పల్లె నారాయణ యాదవ్ వీరయ్య యాదవ్, లగసానిగంగరాజు యాదవ్ పట్టాల శివ యాదవ్ ఈశ్వర్ రెడ్డి ,లింగల్దిన్నెపల్లె నరసింహారెడ్డి బాల దుగ్గి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలకు చిహ్నాలు జాతరలు

విశాలాంధ్ర-పులివెందుల: జాతరలు సంస్కృతీ సంప్రదా యాలకు చిహ్నాలని ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టరు వంగల శశిభూషణంరెడ్డి అన్నారు. సింహాద్రిపురంలో ఆదివారం నిర్వహించిన పె ద్దమ్మతల్లి జాతరలో ఆయన పాల్గొని, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు లక్ష్మినారా యణరెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 80ఏళ్ల తర్వాత సిం హాద్రిపురంలో పెద్దమ్మతల్లి జాతర నిర్వహించ డం శుభపరిణామన్నారు. జాతరలు, తిరుణా ళ్లు, చల్లముద్ద వేడుకలు ఆధ్యాత్మిక సంప్రదా యాల పునరుజ్జీవనానికి నిదర్శనంగా నిలుస్తా యన్నారు. ఈ జాతరను సామూహిక ఉత్స వంగా నిర్వహిస్తారన్నారు. ప్రజల జీవితాలల్లో శాంతి, అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు చేస్తా రన్నారు. అందుకే ఈ జాతరలకు ఆధ్యాత్మి కతకు సామాజిక ప్రాధాన్యత ఉంటుందని తెలి పారు. అమ్మోరి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షం గా ఉండాలని ఆయన కోరారు. బిజెపి సీనియ ర్ నేత శ్రీనాథరెడ్డి, నాయకులు భానుప్రకాష్, కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, అని ల్, మహేశ్వరరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం సహాయానిధితో పేదల ప్రాణాలు కాపాడుతున్నాం

- ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: సీఎమ్ సహాయా నిధి ద్వారా ఎంతో మంది పేదల ప్రాణాలను కాపాడుతున్నామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలో ఆయన స్వగృహం నందు సీఎంఆర్ఎఫ్ చెక్కు లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వేముల మండలం, చింతల జూటూరు గ్రామానికి చెందిన ఎద్దుల గంగాదేవికి రూ. 1, 20,495లు, నల్లచెరువు పల్లి గ్రామానికి చెం దిన వడ్డెరపు గంగాదేవికి రూ.40,350లు, సింహాద్రిపురం మండలం, గురజాల గ్రామా నికి చెందిన భూమిరెడ్డి అమృతవాణికి రూ. 31,365లు, వేంపల్లి మండలం కత్తులూరు గ్రామానికి చెందిన కలమల అంజనమ్మ కు రూ. 1,30,000లు, తొండూరు మండలం, మడూరు గ్రామానికి చెందిన గుజ్జల నాగ మునిరెడ్డికి రూ.67,497ల చెక్కులను లబ్ధిదా రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నా

యుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహా య నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్ర ంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పె ద్దపీట వేస్తోందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

బదలీల చట్టం మాదిరి ఫలితాల చట్టం తేవాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: ఇటీవల ప్రభు త్వం ఉపాధ్యా యులకు తెచ్చిన బదిలీల చట్ట ం మాదిరిగానే 10వ తరగతి ఫలితాల సాధన కోసం ప్రత్యేక చట్టం రూపొందించి దానిని శాశ్వతంగా ఫలితాల అనంత రం బ్రిడ్జ్ కోర్స్ రూపంలో ప్రతి మండలంలో ఒకటి లేదా రెండు కేంద్రా లను విద్యార్థుల సంఖ్యాపరంగా ఏర్పాటు చేసి అన్ని రకాల వసతులు కల్పించి సబ్జెక్టు వారీగా విద్యా వాలంటీర్లను గాని లేదా ఆసక్తితో కూడిన ఉన్నత మానవతా విలు వలు కలిగిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లను గాని నియమించి పారితోషకం లేదా గౌరవ వేతనం ఇచ్చి నిరంతరం ఈ బ్రిడ్జ్ కోర్స్ కేంద్రాలను కొనసాగించాలని అప్పుడే ఫలితాలు అనేవి 100% సాధించగలుగుతా మని పిఆర్‌టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మూడే

సూర్యుడు నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శీపాల ఉమామహేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలా కాకుం డా ఇప్పుడు కొనసాగిస్తున్న రెమెడియన్ తరగతుల బోధన పద్ధతి ఉపాధ్యాయులను వేధించడం కాక మరొకటి కాదని ఎక్కడో పదో పాతికో ఫెయిల్యూర్స్ ను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల సమ్మర్ వెకేషన్ను నాన్ వెకేషన్ గా మార్చి అందరికీ ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని కొనియాడారు. వెంటనే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులతో కూడిన ప్రొసీడింగ్స్ ఇవ్వాలి లేదా ఎండ తీవ్రత దృష్ట్యా రెమెడియన్ తరగతులను వెంటనే రద్దు పరచాలి లేదా సమయాన్ని కుదించాలని పాఠశాల విద్యా కమిషనర్‌ను కోరారు.

గాలివీడు వాసికి అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర-గాలివీడు: మండలవాసి ఆర్కే అ బాకస్ వ్యవస్థాపకుడు తాతిరెడ్డి రామ కృష్ణారెడ్డికి అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ నందు ఎఎఎ (ట్రిపుల్ ఎ) అబా కస్ వారి ఆధ్వర్యంలో అంగుళియా అర్థమే టిక్స్ పైన శిక్షణ అనంతరం 20 వ ఇంట ర్నేషనల్ అబాకస్ కాంపిటేషన్స్ నిర్వహనకు ట్రిపుల్ ఎ వారి ఆధ్వర్యంలో ఈ అవార్డులను ప్రదానం చేయడం జరిగిందని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనంతరం అకాడమిక్ ఎక్సలెం ట్ అవార్డును అందుకోవటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గణితం లో పట్టు ఉంటే ఏ సబ్జెక్ట్ అయినా అవలీలగా చేయగలరని తెలిపారు. ఆర్కే అబాకస్ సంస్థ ఆధ్వర్యంలో 10చేతివేళ్లతో క్యాలిక్యులేటర్ కం టే వేగంగా లెక్కలు చేయడం, చేతివేళ్లలో 1ను ండి 1000 మల్టిప్లికేషన్ టేబుల్స్‌ను పెన్ను పే పర్ లేకుండ క్షణకాలంలో చెప్పగలరు అని తెలిపారు. అన్నమయ్య జిల్లా బీసీ జనరల్ సెక్రటరీ అనగాని రెడ్డెప్ప, ఆర్కే అబాకస్ సభ్యులు అశోక్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

పురుషోత్తంను పరామర్శించిన తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: సింహాద్రిపురంలో సినీ హాస్య నటుడు పద్మనాభం సోదరుడు పురుషోత్తమను ఆదివారం రాజ్య సభ మాజీ సభ్యులుడాక్టర్ ఎన్.తులసి రెడ్డి పరామర్శిం చారు. సింహాద్రిపురంలో ఆదివారం నిర్వహిం చిన జాతర కార్యక్రమానికి రాజగోపాల్‌రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన హాజరయ్యారు. సుమారు 80సంవత్సరాల తర్వాత సింహా ద్రిపురంలో పెద్దమ్మతల్లి జాతర నిర్వహించడం శుభపరిణామని తులసిరెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా 92 ఏళ్ల వయో వృద్ధుడు పురుషోత్తంను పరామర్శించారు. దేవత, కథానాయిక మొల్ల, పొట్టి ప్లీడరు, మర్యాద రామన్న తదితర 9 సినిమాలకు నిర్మాతగా కృషి చేశారని తెలిపారు. కార్యక్ర మంలో సింహాద్రిపురం మాజీ సర్పంచ్ అర విందనాథ రెడ్డి, బిదినంచెర్ల చెన్న కేశవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులుఅమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మునిబాబుకు ఘన సత్కారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం జెండా మాను వీధి లోని డాక్టర్ మొమ్మెల మునిబాబును ఆదివారం ఆయన నివాసం నందు ఘనంగా సత్కరించారు. వీడియో ట్రాన్స్మిషన్ స్కీమ్స్ టు ఇంప్రూవ్ క్వాలిటీ ఆఫ్ సర్వీసెస్ ఇన్ వైర్ లెస్ నెట్ వర్క్ నందు డాక్టరేట్ సాధించిన సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సేవాసమితి అధ్యక్షులు రాజు శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా ల చేతులమీదుగా పుష్ప గుచ్ఛం ఇచ్చి దుశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మునిబాబు వీడియో ట్రాన్స్మిషన్ స్కీమ్స్ టు ఇంప్రూవ్ క్వాలిటీ ఆఫ్ సర్వీసెస్ ఇన్ వైర్ లెస్ నెట్ వర్క్ నందు పరిశోధన జరిపి డాక్టరేట్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మునిబాబు మరెన్నో పరిశోధన ఆవిష్కరణలలో విజయం సాధించిఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి లింగాల మండల కో ఆర్డినేటర్ మస్తాన్ భాషా,పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు బండారు రాజు, రవి కుమార్,నాగేంద్ర, మాల్యాద్రి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మావిళ్లమ్మ దేవతను దర్శించిన తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయ పేట మం డలం చిలేకాంపల్లె గ్రామంలో వెలసిన మావి ళ్లమ్మ దేవతను మాజీ రాజ్యసభ మాజీ సభ్యు లు, డాక్టర్ ఎన్.తులసిరెడ్డి దర్శించుకుని ప్ర త్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతరకు విచ్చేసిన తులసిరెడ్డికి స్థానిక నాయకులు చిదంబరంరెడ్డి, ఆవుల మాధవరెడ్డి, రామాంజనేయ రెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట

కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగ రాజు, రమణ తదితరులు ఉన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లి మండలం, దిన్నె పాడు గ్రామంలో 2.30 లక్షలతో నిర్మించిన (మినీ గోకులం) పశువుల షెడ్డును మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతూ వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. పాడి రైతులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం పశువుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామానికి మినీ గోకులాలను మంజూరు చేయడం జరిగిందని రైతులందరూ ఈ పశువుల షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మినీ గోకులాల వల్ల పశువులు ఎండ, వాన, చలి వంటి సమస్యలకు ఇబ్బందులు పడకుండా ఆరోగ్యంగా జీవిస్తాయన్నారు. మినీ గోకులాల వల్ల పాడి రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్, బీజేపీ మండల అధ్యక్షుడు హాస్పిటల్ కమిటీ సభ్యులు కొండూరు వెంకట్రామ రాజు, మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, శంకారపు జయరాం, ధర్మరాజు, షేక్ ఆరీఫ్, సిద్దిక వెంకటరామిరెడ్డి, రాజంపేట తెలుగు యువత అధ్యక్షుడు తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, సయ్యద్ మసూద్, ముక్తార్ అహ్మద్, జె.కె.రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సంజీవ రాజు, రఘురామ రాజు, లక్ష్మీరాజు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డేపల్లెలో నీటి సమస్య పరిష్కరించిన మంత్రి

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం లక్కిరెడ్డిపల్లి మండలం, వడ్డేపల్లి గ్రామంలో గతంలో వేసిన బోరుకు నూతన మోటర్ బిగించి గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చాలా గ్రామాలలో నీటి సమస్య ఉండడంతో నూతన బోర్లు వేసి గ్రామాలకు నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి గ్రామ ప్రజలు మంత్రివర్యులకు పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో వడ్డేపల్లి గ్రామ ప్రజలు మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మయ్య వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేసిన మంత్రి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం లక్కిరెడ్డిపల్లె పర్యటన సందర్భంగా వడ్డేపల్లి గ్రామానికి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి గ్రామానికి చెందిన ఆర్.లక్ష్మయ్య తన కాలుకు గాయం ఏర్పడడంతో వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేయాలని మంత్రిని కోరారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి అప్పటికప్పుడే ఆయన వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేసి లక్ష్మయ్యకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఫోన్ చేసి తెలిపారు.

నూతనంగా దేవాలయాన్ని ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం లక్కిరెడ్డిపల్లి మండలం, బెస్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రివర్యులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపానికి చేరుకున్న ముఖ్యఅతిథులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ కోర్సు పుస్తకాలు ఉచితంగా పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరం నబికోట లోని మద్రస ఎ ఫైజానె మహబూబె సుబ్హాని లో ఆదివారం దిని కోర్సు క్యాంపు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న అంజుమన్ తరఖీ? ఉర్దూ కడప జిల్లా శాఖ అధ్యక్షుడు సత్తార్ ఫైజి మాట్లాడుతూ బాల్యం నుంచే ధార్మిక చింతన మానవ విలువలు నేర్పాలని ఉచిత సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రచయిత మతగురువు మహబూబ్ ఖాన్ యుసుఫ్ జయి విద్యార్థులకు 30 రోజుల ఉచిత సమ్మర్ కోర్సు ఆధ్యాత్మిక పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో అమీర్ జమాఅత్ అబు ముబారక్, హాఫిజె ఖురాన్ మహమ్మద్ ఇమ్రాన్ దాదాపు నలభై మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ను కలిసిన ట్రాన్స్ పోర్టర్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: పేద ఎస్సీ, ఎస్టీల పేరుతో వాళ్ళకే తెలీకుండా టెండర్లు దాఖలు చేసి దళితులకు అన్యాయం జరుగుతుందంటూ ట్రాన్స్ పోర్టర్లు రామ్మూర్తి నాయక్, గురు స్వామి, ఓబిలి శంకర్ లు ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప హెచ్‌పిసిఎల్ టెండర్లలో అక్రమాలు జరుగుతున్నాయని వాపోయారు. చెన్నైలో నివాసమున్న కొంత మంది బ్లాక్‌మనీదారులు ఐదారు మంది వివిధ జిల్లాలలో ఉన్న పెట్రోలియం డిపోలు పిలిచిన ట్రాన్స్‌పోర్ట్ టెండర్లలో పెద్ద ఎత్తున ఎస్టీ, ఎస్సీ మహిళల పేరుతో టెండర్లు దాఖలు చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ప్రస్తుతం కడప హెచ్.పీ.సి.ఎల్ డిపో పిలిచిన ట్రాన్స్పోర్ట్ టెండర్లలో చెన్నైకి చెందిన ఒక ఓసి బ్లాక్‌మనీదారు బినామీ ఎస్సీ, ఎస్టీ మహిళల పేరుతో పెద్ద ఎత్తున టెండర్లు దాఖలు చేసిన విషయం బయటకు పొక్కిందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత రేషన్ బియ్యం, భర్తకు వచ్చే వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటే తప్ప కుటుంబం గడవని యానాది మహిళ పేరుమీద 2 కోట్ల రూపాయలు విలువైన టెండర్ దాఖలయిందనీ తెలిపారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి దళిత గిరిజనులకు తగు న్యాయం చేయాలని ఢిల్లీలో ఉన్న నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్ మెంబర్‌ను కలిసి పాత అసలైన ట్రాన్స్‌పోర్టర్లు అన్ని వివరాలతో ఫిర్యాదు చేశామన్నారు.

వక్ఫ్ నూతన సవరణ చట్టాన్ని రద్దు చేయకపోతే కూటమి ప్రభుత్వంలో వణుకు పుట్టాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగ రంలో ఆదివారం వక్ఫ్ నూతన సవరణ చ ట్టానికి వ్యతిరేకంగా జరిగిన గ్రాండ్ లాం గ్ మార్చ్ కార్యక్రమంలో కుల,మత, రాజకీయ పార్టీ లకు అతీతంగా నాయకులు, కార్యకర్తలతో పాటు సామాన్య జనం స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని. గౌస్ పీర్ అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ పార్టీ నాయకులు తప్ప మిగిలిన అన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ లాంగ్ మార్చ్ గౌస్ నగర్ లో ప్రారంభమై ముఖ్య కూడళ్ళ మీదుగా 7 రోడ్స్ సర్కిల్ వరకు కొనసాగింది, 7రోడ్స్ సర్కిల్లో జరిగిన సభలో అందరూ నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడారు. ముఖ్యంగా కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లుకు సహకరించిన రాబోయే ఎన్నికలలో బిజెపి, టిడిపి, జనసేన తదితర పార్టీలను తరిమి కొట్టాలని, పవన్ కళ్యాణ్ మళ్లీ సినిమాలు తీసుకోవాలని, ముసలాయన చంద్రబాబు విశ్రాంతి తీసుకోవాలని, బిజెపి అద్వానీని ఇంట్లో కూర్చో పెట్టినట్లు మోడీని కూర్చోబెట్టాలని, కుల మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా కలిసికట్టుగా పోరాడి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ఎలాగైతే స్వతంత్రం కోసం ప్రాణాలర్పించి పోరాడేమో అలాగే మన సంవిధాన్ కోసం మనం పోరాడి కాపాడుకోవాలి.వక్ఫ్ హమారా హక్ హాయ్ గర్జించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు సామాన్య జనం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అలుపెరుగని పోరాట యోధురాలు బోలా పద్మావతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి బోల పద్మావతి అని ఈటె రామచంద్రయ్య అన్నారు. ఆదివారం ఆమె వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బోలా పద్మావతి వై.యస్.ఆర్.కుటుంబంతో 1987నుండి 2021వరకు మారుతీనగర్, రాజారెడ్డి వీధి. సియోనుపురం మూడుసార్లు కౌన్సిలర్గా, ఒకసారి ఇన్చార్జ్ చైర్మన్ గా మరియు మూడుసార్లు కార్పొరేటర్గా గెలిచి మహోన్నత వ్యక్తిగా ప్రజలకు సేవలు చేసిన ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు రాజశేఖర్ రెడ్డి అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ పార్టీ ఆవిర్భావం నుండి ఆయన వెంట నడిచి ఆయన విజయానికి పాటుపడిన వ్యక్తి బోలా పద్మావతి అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బోలా జయరామ, బోలా వెంకట చక్రధర్,బోలా తనూజా, ఈటె వెంకట జగన్నాథ్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం లక్కిరెడ్డిపల్లె మండల పర్యటన సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండలంలోని నరసింహారాజుగారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గదులు మరమ్మతులకు గురయ్యాయని వీటిని వెంటనే రిపేరు చేయించాలని గ్రామ ప్రజలు మంత్రికి తెలియజేశారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి పాఠశాల నూతన గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

170మంది పేద ముస్లిం బాలురకు ఉచిత ఒడుగులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: హబీబున్నీసా మస్జీద్ కమిటీ వారు గత 40సంవత్సరాలుగా ఉచిత సేవా కార్యక్రమాలు జరుపుతున్నారు. 40 సంవత్సరాలు పూర్తి చేసుకొని 41వ వార్షికోత్సవంలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా స్థానిక కెహెచ్ఎం వీధిలోని వైయస్సార్ పార్క్ నందు సుమారు 170మంది పేద ముస్లిం బాలురకు ఉచిత వడుగుల మహోత్సవం జరిపారు. అనంతరం ఆ బాలురకు నేకేజీల గోధుమ పిండి. ఒక నూనే ప్యాకెట్, ఒక జత బట్టలు, 10రోజులకు సరిపడా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హబీబున్నీసా మస్జిద్ కమిటీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వీవిఎస్ ముక్తియార్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాతలకు మరియు దాక్టర్లకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి ప్రజా ఉపయోగకర కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. 500మందికి భోజనం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఖాజీలు జనాబ్ నజీర్ మైలానా, జనాబ్ ఆరీఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

మోసానికి గురి కాకుండా జాగ్రత్తపడండి:డిఆర్వో

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : "అప్రమత్తంగా ఉండండి .. మోసాలకు గురికాకుండా జాగ్రత్తపడండి" అని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో సైబర్ మోసాలు అధికమవుతున్న తరుణంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ డిఆర్వో ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలను మోసగించేందుకు నేరస్తులు కొత్త కొత్త మార్గాలను అనుసరిస్తున్నారు. ముఖ్యంగా, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా యాప్స్‌ను ఉపయోగించి, ప్రభుత్వ అధికారులు, బ్యాంకు ఉద్యోగుల పేరుతో ఫేక్ ఖాతాలు సృష్టిస్తూ ప్రజల నుంచి డబ్బు వసూలు చేయడం జరుగుతోంది.

వాట్సప్ డీపీ మోసం విధానం

నేరస్తులు జిల్లా కలెక్టర్ లేదా ఇతర ఉన్నతాధికారుల ఫోటోను ఉపయోగించి వాట్సాప్ ఖాతా రూపొందిస్తున్నారు. ఆ ఖాతాల ద్వారా "అత్యవసరంగా డబ్బు పంపండి" అనే సందేశాలు పంపుతున్నారు. కొంతమంది వాటిని నిజమైన అధికారుల ఖాతాలుగా నమ్మి డబ్బులు పంపుతున్నారు.

ప్రజలకు సూచనలు

అధికారుల పేరుతో వచ్చే మెసేజ్‌లు, కాల్స్‌ను నమ్మకండి. ఎవరు డబ్బు అడిగినా మొదట ఆ వ్యక్తి నిజమైన అధికారేనా అనే విషయాన్ని అధికారికంగా నిర్ధారించుకోండి. తెలియని లింకులు, ఫోటోలు, ఫైళ్లను ఓపెన్ చేయవద్దు. వాట్సాప్ డీపీ చూసి నమ్మకండి అవి ఫేక్ కావొచ్చు. అనుమానాస్పదమైన విషయాన్ని వెంటనే స్థానిక అధికారులకు లేదా పోలీసులకు తెలియజేయండి.

సైబర్ మోసాలకు ఫిర్యాదు చేయాలంటే హెల్ప్‌లైన్ నంబర్: 1930

ఆన్‌లైన్ ఫిర్యాదు వెబ్‌సైట్ సైబర్‌క్రైమ్ డాట్ జీవోవీ డాట్ ఇన్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఎటువంటి సందేహాస్పద మెసేజ్‌లు వచ్చినా వెంటనే అధికారులను సంప్రదించి నిజాన్ని తెలుసుకోవాలి. మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం: కస్తూరి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని తెలుగుదేశంపార్టీ రాష్ట కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు భరోసా ఇచ్చారు.ఆదివారం పెనగలూరు మండలంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు జరుగుతున్న ఆన్యాయం గురించి తెలుసు నాకు బాధగా ఉంది,మీ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్యలన్నింటిని అధిష్టానం దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.తెలుగుదేశంపార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు జరుగుతున్న ఆన్యాయం ఇప్పటికే ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా పూర్తి సమాచారం అధిష్టానానికి చేరిందన్నారు.వైసిపి రాక్షస పాలనలో ఎండనకా,వాన అనకా పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు నాయకులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని కస్తూరి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడును అక్రమంగా జైల్లో పెట్టినప్పుడు నిరాహార దీక్షలు చేశాం, రోడ్డెక్కి ఆందోళన కార్యక్రమాలు చేశాం,పోలీసుల వద్ద లాఠీ దెబ్బలు తిన్నాం అయినా ఇప్పటికీ కూడ న్యాయం జరగలేదని కార్యకర్తల నుండి ఆగ్రహం కట్టలు తెంచుకుంది.వైసిపి వారికే న్యాయం జరుగుతుంది, నిజమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు న్యాయం జరగలేదని సమావేశం దృష్టికి తెచ్చారు,ఇప్పటికీ కూడ కోర్టులకు తిరుగుతన్నామన్నారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచినేని విశ్వేశ్వరనాయుడు, నాయుడోరి రమణ,పెరుగు కృష్ణయ్యనాయుడు, యనమల విజయభాస్కర్ స్థానిక కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయం ప్రారంభం



విశాలాంధ్ర–కొండాపురం: కొండాపురం మండలంలోని ముచ్చుమర్రి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు దాతల సహకారంతో ముచ్చుమర్రి–పి.అనంతపురం గ్రామాల మధ్యలో కనుమ వద్ద ఆంజనేయ స్వామి ఆలయం నిర్మించారు. ఇందులో భాగంగా శనివారం రోజు గణపతి పూజ, హెూమం చేశారు. ఆదివారం రోజు అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు శిఖరకలశ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పాడ నిధులు, పనుల మీద పరిశీలన ఎన్నడో ?

వేముల మండలంలో ప్రధాన సమస్యలు విస్మరించిన పాడ -పాడ పనుల్లో అవినీతిపై బీటెక్ రవి సిఎంకి పిర్యాదు
వేముల మండలంలో విచారణ,పరిశీలన ఎన్నడో?

విశాలాంధ్ర – వేముల : పాడ పులివెందుల ఏరియా డెవలప్మెంట్ అథారిటీ అప్పటి అధికార పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు అక్రమార్జనకు కల్ప వృక్షంలా మారింది అని గతంలో బిటెక్ రవి గట్టిగా ఆరోపించారు పాడ అనేది పులివెందుల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేకం గా ఏర్పాటు చేశారు నిధులు కేటాయించారు అయితే అభివృద్ధి మాట దేవుడు ఎరుగు వైసిపి నాయకులకు అక్రమ సంపాదన కి రాచ బాట అయింది అని పాడ నిధులతో వారు జేబులు నింపు కున్నారు అని పాడా పనులలో భారీ అవినీతి జరిగింది తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇంచార్జ్ బిటెక్ రవి ప్రభుత్వానికి పిర్యాదు చేయటం తో నియోజక వర్గం లో ప్రతి పల్లెలో పాడ నిధులతో చేపట్టిన పనుల్లో జరిగిన అవినీతి నీ గుర్తించడానికి పాడ నిధుల తో చేపట్టిన పనులను పరిశీలించి జరిగిన అక్రమాలు, అవినీతి నిర్ధారించి ఆ నివేదికను ప్రభుత్వం కి నివేదించడానికి ప్రత్యేక బృందం నీ ఏర్పాటు చేసింది ప్రభుత్వం అయితే ఈ బృందం నియోజక వర్గంలో పరిశీలన దాదాపు నత్త నడక న సాగుతుంది అని ఆరోపణలు వస్తున్నాయి. ఇంతవరకు వేముల మండలంలో పాడ నిధుల మీద వారు ఏలాంటి పరిశీలన చేయలేదు అసలు వేముల మండలము లో పాడ నిధులు కేటాయించలేదు ఎక్కడ ఏ పనుల చేయలేదు నిధులు దుర్వినియోగం కాలేదు అన్నట్లుగా ఉన్నారు కానీ వాస్తవానికి పాడ నిధుల తో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వైసిపి నాయకులు అందిన కాడికి దోచుకున్నారని పాడ నిధులు తో అభివృద్ధి శూన్యముఅని పులివెందుల టీడిపి ఇంచార్జ్ బిటెక్ రవి మొదటినుండి గట్టిగా ఆరోపిస్తున్నారు వేముల మండల లో పాడ నిధుల ద్వారా చేసిన పనుల్లో అభివృద్ధి కన్న అవినీతే ఎక్కువ జరిగింది అని అభియోగాలు ఉన్నాయీ వేముల మండలం లో ప్రదాన సమస్యలను పాడ విస్మరించి నది అని పాడ నిధులను అప్పటి అధికార పార్టి నాయకులు అప్పనం గా ఆరగించారు అని ఆరోపణలు ఉన్నాయి అందుకు ఉదాహరణ కి మండలం లో ప్రదానం గా ఉన్న సమస్యలు ఎన్నో ఉన్నాయి వేముల మండల కేంద్రం లో ఉన్న బారుల సంక్షేమ వసతి గృహం నందు సమస్యలు అధికం గా ఉన్నాయి విద్యార్థులకు ప్రధాన సమస్య అయినటువంటి స్నానపు గదులు ,లెట్రిన్లు చాలా అద్వాన పరిస్థితిలో ఉన్నాయినేటికీ కూడా అక్కడ మరుగు దొడ్లు సరిగా లేకపోవడం వల్ల ఆరుబయటే విద్యార్థులు స్నానాలు చేయాల్సి వస్తున్నది హాస్టల్ భవనాల్లో పై పెచ్చులు ఉడి పడేలా ఉన్నాయి వర్షం వస్తె విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ జగారాలు చేసే పరిస్థితి నెలకొన్నది అయితే ఇలాంటి సమస్య అధికారులకు కానీ అప్పటి అధికార పార్టి నాయకులకు కనపడలేదు నూతన గదుల నిర్మాణం చేపట్టడానికి లేదా వాటిని బాగు చేయడానికి పాడ నిధులు కేటాయించవచ్చు కానీ అలాంటివి ఏమీ చేయలేదువాడుకోవడానికి వీలు లేకుండా అద్వాన పరిస్థితి లో అక్కడి మరుగు దొడ్లతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు అయితే పాడ అధికారులూ నాయకులు ఈ సమస్య నీ విస్మరించిన విద్యార్థులు పడుతన్న ఈ సమస్యల మీద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థ సారథి రెడ్డి చొరవ చూపి ఈ సమస్యలను యురేనియం సంస్థ దృష్టి కి తేవడం తో వారు వాటినీ మరమ్మతు చేస్తున్నారు కానీ పాడ నిదులు వసతి గృహం లో సమస్యల పరిష్కారం కోసం రూపాయీ కుడా కేటాయించలేదు ఇది ఇలా ఉంటే అన్ని గ్రామాలలో ప్రధాన సమస్య అయినటువంటి డ్రైనేజీ గ్రామాల్లో మరుగు రొడ్ల మీద పారుతున్న పట్టించుకోలేదు ఎక్కడ చూసినా పారిశు ధ్య సమస్యలే ఈ పారిశుద్య సమస్య ను శాశ్వతం గా పరిష్కరించే ప్రయత్నం చేయలేదు కేవలం అవసరం లేని చోట్ల సీసీ రోడ్డు వేయడం కాంపౌండ్ వాల్ కట్టడం ఊరూరా చేశారు అలాగే గ్రామాలలో నెలకొన్నటు వంటి చాలా సమస్యలకు పరిష్కారం చూపలేదు గ్రామాల్లో మరో ప్రధాన సమస్య ఆరోగ్య ఉప కేంద్రాల మరమ్మత్తులు మండలం లో నీ అన్ని గ్రామాలలో దాదాపుగా ఆరోగ్య ఉప కేంద్రాలు పాడు పడ్డాయి కొన్ని చోట్ల మూత పడ్డాయి దీనితో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు గ్రామాల్లో వైద్యం అందని ద్రాక్ష లా మారింది కనీసం ప్రథమ చికిత్స చేసే సౌకర్యం కూడా లేని దుస్థితి పాడ నిధులతో పాడు అయిన ఆరోగ్య ఉప కేంద్రాల అభివృద్ధికోసం ఒక్క రూపాయీ కుడా కేటాయించలేదు పాడ నిధుల తో ఉప కేంద్రాలను అభివృద్ధి చేసే అవకాశం ఉన్న వాటిని పట్టించుకోలేదు నేటికీ పాడు పడ్డ భవనాల్లో నే ఈ ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి కనీసం మౌలిక వసతులు కూడా లెకుండా ఉన్నాయి అధికారులు అప్పటి అధికార పార్టీ నాయకులు ఈ ఆరోగ్య ఉప కేంద్రాల వంక చూడనే చూడలేదు కేవలం జేబులు నీంపు కోవడానికి వీలున్నటువంటి పనులు మాత్రమే నాయకులు ఎంచుకొని ఈ పాడ నిధులను ఖర్చు చేశారు జేబులు నింపుకున్నారు అని పలువురు ఆరోపించారు ఆరోగ్య ఉపకేంద్రాలు నూతనవి నిర్మించక పోయినా వాటిలో మౌలిక వసతులు కల్పించి ఉంటే బాగుండు అలాగే మండలంలో ఉన్నటువంటి అన్ని ప్రాథమిక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి కొరకు చాలా ఇబ్బందులు ఉన్నాయి విద్యార్థుల తాగునీటి వసతి కోసం పాడా నిధులతో అక్కడ మినరల్ వాటర్ ప్లాంట్ ఎర్పాటు చేయవచ్చు అలాంటి అవకాశం ఉన్న ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు పాఠశాల లో విద్యార్థుల కు నిత్యం అవసరం అటువంటి సదుపాయాలు కల్పించలేదు నేటికి కూడా అన్నిచోట్ల పాఠశాలలో విద్యార్థుల దాహం తీర్చడానికి మినరల్ వాటర్ సౌకర్యం లేక స్థానిక మినరల్ వాటర్ ప్లాంట్ నుంచి నీరు కొనుక్కొని పోయి విద్యార్థుల దాహం తీర్చే పరిస్థితి ఉన్నది అయినా కుడా అధికారులు కానీ వైసీపీ నాయకులు కానీ ఎవరు ఇలాంటి పనుల మీద దృష్టి పెట్టలేదు పాడ అంటే పంచుకు తినడం అనే విధంగా పనులు చేపట్టారు నిధులు వృధా చేశారు నేడు విద్యా బోధన అంతా డిజిటల్ అయినది అయితే పాఠశాలలో డిజిటల్ విద్యా బోధనకు అవసరమై న ప్రొజెక్టర్ ,కంప్యూటర్ లు లాంటి పరికరాలను చేకూర్చ వచ్చు అలాంటి ఏమి చేయలేదు చాలా పాఠశాల లో విద్యార్థులకు డిజిటల్ విద్యా బోధనకు అవసరమైన ఎలాంటి సదుపాయాలు ను ఈ పాడా నిధులతో చేకూర్చే ఆలోచన నే చేయలేదు మండల కేంద్రము అయిన వేముల లో ప్రధాన సమస్య ఒక్క బస్ షెల్టర్ కూడా లేక పోవడం ఏళ్ల తరబడి వేముల మండల కేంద్రంలో ప్రయాణికులు వేచి ఉండడానికి ఒక్క బస్సు షెల్టర్ కూడా లేదు అయితే ఈ సమస్యను పాడా నిధుల తో తీర్చవచ్చు ను వేములలో ప్రధానంగా రెండు బస్సు షెల్టర్లు నిర్మించవచ్చు కాని ఎవరు పట్టించుకోలేదు ప్రతి రోజు మండల పరిసర గ్రామాల నుంచి మండల కేంద్రమైన వేములకు వివిధ పనుల మీద వేముల కు వస్తుంటారు పోతుంటారు ఏళ్ల తరబడి ఇక్కడ ఒక బస్సు షెల్టర్ కూడా లేదు ప్రయాణికులు బస్సులకోసం రోడ్ల మీద ఎదురు చూడాలి వర్షం వస్తె తడవాలిఎండకు ఎండాలి లేదా పక్కన ఉన్న చిన్న చిన్న షాపులో కి పరుగులు పెట్టాలి. పాడా నిధులు ఖర్చు చేసి మండల కేంద్రంలో రెండు బస్ స్టాప్ లలో బస్ షెల్టర్‌ను నిర్మించవచ్చు. అయితే అధికారులు వైసిపి నాయకులు అలాంటి ఆలోచన చేయలేదు ఒక్క బస్ షెల్టర్ నీ కుడా నిర్మించలేదు మండల కేంద్రం విషయం పక్కన పెడితే మండలంలో నీ ప్రతి గ్రామాల లోని ప్రజలు నిత్యం తమ అవసరాల కోసం పులివెందుల, వేంపల్లి ,కడప పట్టణాలకు ప్రయాణాలు చేస్తూ ఉంటారు అయితే ఎక్కడ ప్రయాణికులు వేచి ఉండడానికి నీలువను నీడ కూడా లేని దుస్థితి ప్రధాన రహదారికి సమీపంలో ఉన్నటువంటి గ్రామాల ప్రజలు బస్సుల కోసం వేచి ఉండడానికి ఒక బస్సు షెల్టర్ ను కూడా లేదు ఈ పాడా నిధులతో ప్రతి గ్రామ ప్రధాన రహదారి వద్ద ఒక బస్ షెల్టర్ ని ఏర్పాటు చేయవచ్చు కానీ అలాంటి ఆలోచన ఎవరు చేయలేదు పులివెందుల ప్రాంత అభివృద్ధి కోసం ఏర్పడ్డ పాడ వైసిపి నాయకులకు కాసుల వర్షం కురిపించే కల్పవృక్షం లా మారింది తప్ప సమస్యల పరిష్కారం కోసం కాదని ప్రజల అభిప్రాయం పాడ నిధుల తో నాయకులు అభివృద్ధి చెందిందారు తప్ప సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా ఉన్నదిఅని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు ఇవే కాక మండల పరిధిలో అనేక సమస్యలు ఉన్న వాటి పరిష్కారానికి పాడ నిధులు వినియోగించలేదనేది జగమెరిగిన సత్యం మండల వ్యాప్తం గా అంగన్ వాడి కేంద్రాల పరిస్థితి కూడా దయనీయం గా ఉన్నది మండలం లో కొన్ని కొన్ని గ్రామాల లో ఆంగన్ వాడి కేంద్రాల్లో వసతులు లేవు కొన్ని చోట్ల సొంత భవనాలు లేవు భవనాలు ఉన్న మౌలిక వసతులు కరవు పాడా నిధులతో వాటిని అభివృద్ధి చేసే అవకాశం ఉన్న వాటిని పట్టించుకున్న నాథుడే కరువు అయ్యారు ఇలా ఎన్నో ఎన్నో ప్రజా. ఉపయోగకరం అయిన పనులన్నీ పక్కన పెట్టినారు ఒక వేముల మండలంలో నే కాదు పులివెందుల తాలూకాలో పాడ నిధులతో చేపట్టిన పనులలో నిధులు అన్ని దుబారా చేసారు నాయకుల జేబులు నింపుకున్నారు అని కూటమి నాయకుల వాదన ఏది ఏమైనా వారి ఆరోపణలను ప్రభుత్వం ఆలకించి పులివెందుల నియోజకర్గం లో తనిఖీలు చేస్తున్నది అయితే ఈ తనిఖీలు నత్త నడకన సాగడం వల్ల వేముల మండలంలో పాడ నిధుల పనుల ను తనిఖీ చేయడం మరిచిపోయారో లేదా మరింత ఆలస్యంగా చేపడుతారు తెలియదు ఎప్పుడు తనిఖీలు చేస్తారో ఎదురు చూడాలి.

11న మిట్స్‌లో ఈఏపీసెట్-2025
ఆన్లైన్ ప్రాక్టీస్ పరీక్ష

విశాలాంధ్ర-మదనపల్లె: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఈఏపీసెట్-2025 ఆన్లైన్ పరీక్ష కు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు, అన్నమయ్య జిల్లా లోని మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వారు ఆన్లైన్ లో మోడల్ ఈఏపీసెట్ ప్రాక్టీస్ పరీక్ష - 2025 ను విద్యార్థులకు నిర్వహిస్తున్నది. ఈ నెల 11 వ తేదీన నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఆదివారము రోజున కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆన్లైన్ లో ఈ పరీక్ష విద్యార్థులకు ఏవిధంగా ఉంటుందో, సరి అయిన సమయం లో విద్యార్థులు పరీక్షను ఎలా నిర్దేశించగలరో తెలియుటకు విద్యార్థులకు ఈ సదవకాశాన్ని మిట్స్ కళాశాల వారు ఉచితముగా మే 11 వ తేదీన ఉదయం 10:00 - 01:00 మరియు మధ్యాహ్నం రెండవ విడత 02:00 - 05 :00 ్రావీ% కళాశాల నందు కంప్యూటర్లలో పరీక్షను నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ స్ట్రీమ్ వారికే ఈ అవకాశమని ఇంటర్ రెండవ సంవత్సరము పూర్తిచేసుకున్న విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చని ఆయన అన్నారు. వివరాలకు కళాశాల వెబ్సైటు %ఋఋ.ఎఙం.ఖఎ.అఅ% లో పొందుపరిచామని వివరాలకు 8712655132,134,138 కు ఫోన్ ద్వారా వివరాలు పొందవచ్చని అన్నారు. పోస్టర్ ఆవిష్కరన కార్యకమములో ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషన్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, సీనియర్ అడ్మిన్ ఆఫీసర్ ప్రతిభ, సీనియర్ మేనేజర్ కమ్యూనికేషన్ మారుతీ ప్రసాద్, ఏం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ ఫార్మ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర-మదనపల్లె: గుర్రంకొండ మండలం శెట్టివారిపల్లి సర్పంచ్ నారా వెంకటరమణ బొడిగుట్ట నందు నిర్మించిన పౌల్ట్రీ ఫామ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు అనంతరం స్వల్ప విందును స్వీకరించారు. సర్పంచ్ కుటుంబానికి కోళ్ల ఫాం ద్వారా మంచి జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ మండల నాయకులు జగదీష్ ఎల్లుట్ల మురళి తరిగొండ నౌషాద్ చలమారెడ్డి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, తనయులు సాయివికాస్ రెడ్డి వేసే వ్యూహాత్మక ఎత్తు గడలు ఫలిస్తున్నాయి. ఆదివారం ఎస్ ఉప్పరపల్లి వైసిపి కి చెందిన బొట్ల వెంకటరెడ్డి అద్వర్యంలో సుమారు 100 మంది పైగా వైసిపి పార్టీకి స్వస్తి పలికి మూకుమ్మడిగా తెలుగుదేశంపార్టీలో చేరిపోయారు. అదేవిదంగా రాఘవరాజుపురం గ్రామపంచాయతీ పరిధిలోని కాపుపల్లికి చెందిన వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన కార్యకర్తలకు, నాయకులకు ముక్కా రూపానందరెడ్డి, సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి తనయులు విశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి అందరికీ అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు.పార్టీలో కష్టపడ్డ వారికి అందరికీ ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. మనం అందరం ఒక కుటుంబ సభ్యులలా మెలుగుదామన్నారు. ఈ కార్యక్రమంలో సింగమాల రఘునాధరెడ్డి, తనయులు విశ్వనాథ్ రెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పిఎస్ వేణు, చరణ్, గోపాల్ రెడ్డి,కంచిరాజు రామరాజు, తిరుపతి శేఖర్, కొలవల సుబ్బరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట పార్లమెంట్ పరిధిలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యం

స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలి- పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్.

విశాలాంధ్ర-మదనపల్లె: రాజంపేట పార్లమెంట్ పరిధిలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ తెలిపారు. ఆదివారం జనసేన పార్టీ మహిళా నాయకురాలు జయ భవ్య కిషోర్ ఆధ్వర్యంలో మదనపల్లి పుంగనూరు బైపాస్ కొండ మారిపల్లి సర్కిల్ నందు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ మరియు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మై ఫోర్స్ మహేష్ మాట్లాడుతూ రాబోయే సంవత్సరంలో లోపు స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పంచాయతీల్లో మండలాల్లో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి స్థానిక సంస్థల్లో జనసేన పార్టీ విజయమే లక్ష్యంగా ఈరోజు నుంచి పనిచేయాలని అలాగే ఈరోజు పున్నమారపల్లి సర్కల్లో జనసేన జెండా ఆవిష్కరించడంతో రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి నే జనసేన పార్టీ విజయకేతనం ఎగరేసే వరకు ప్రతి కార్యకర్త ప్రజల్లో తిరిగి కూటమి ప్రభుత్వ పథకాలను ఫలాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తూ ప్రతినిత్యం జనసేన పార్టీ కోసం సమయం కేటాయించి పార్టీ బలోపేతాని కృషి చేయాలని అలాగే ఈ జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహించిన జయ భవ్య కిషోర్ మరియు కొండామరపల్లి గ్రామ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల ను అభినందించారు ఈ కార్యక్రమంలో తంబాలపల్లి జనసేన పార్టీ పిఓసి రాయచోటి జనసేన పార్టీ పిఓసి రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి కడప సురేంద్ర చిత్తూరు జిల్లా లింగల్ సెల్ ప్రెసిడెంట్ అమర్ నారాయణ మదనపల్లి జనసేన పార్టీ తోట కళ్యాణ్ పుంగనూరు నియోజకవర్గ చిత్తూరు జిల్లా కార్యదర్శి రమణ గోవికొండ మాజీ చైర్మన్ శివప్ప నాయుడు రాజంపేట జనసేన పార్టీ నాయకులు రెడ్డి రాణి రమ శ్రీనివాసులు పీలేరు నియోజకవర్గం నాయకులు చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి కామిశెట్టి సుధాకర్ లు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన పార్టీ లక్ష్యంగా అన్ని నియోజకవర్గాల జనసేన పార్టీ నాయకులు ఇన్చార్జిలు ఒక్కదాటిపై కృషిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉన్న మదనపల్లి తంబాలపల్లి పుంగనూరు పీలేరు రాయచోటి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో గ్రామ పంచాయతీలు మండలాలు జనసేన ప్రాతినిధ్యం పెరిగే విధంగా జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ గారితో కలిసి అని నియోజకవర్గంలో నాయకులు కృషిచేసి రాజంపేట పార్లమెంట్లో ప్రతి నియోజకవర్గం జనసేన పార్టీ అడ్డగా మార్చి వరకు కృషి చేస్తామని ఈ కార్యక్రమానికి అన్ని నియోజకవర్గాల నాయకులు ఆహ్వానించి ఈ కార్యక్రమంకి మమ్మల్ని ఆహ్వానించిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మహేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొండమురుపల్లి గ్రామ జనసేన నాయకులు సల్మాన్ ,అయ్యప్ప ,రాజశేఖర్ ,షాబీర్, జనసేన పార్టీ నాయకులు సందీప్ ,రెడ్డి ,మనోజ్ ,నరేష్ ,నాగేంద్ర, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తిరువెంగళపురంలో అంకాలమ్మ తిరుణాల సంబరాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కడప జిల్లా, పోరుమామిళ్ల మండలంలోని తిరువెంగళపురం గ్రామంలో అంకాలమ్మ తిరుణాళ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ ప్రజల భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ వైభవంతో నిండిన ఈ ఉత్సవం ఊరంతా ఆనందోత్సాహాలతో కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ ఒక మేకపోతును అమ్మవారికి బలిగా సమర్పించడం ఈ తిరుణాల ప్రత్యేకత.

సాంప్రదాయ ఆచారాలతో ఉత్సవ శోభ

అంకాలమ్మ తిరుణాళ సందర్భంగా తిరువెంగళపురం గ్రామంలో సాంప్రదాయ ఆచారాలు, ఆగమశాస్త్రోక్త పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామంలోని అంకాలమ్మ ఆలయం రంగురంగుల పుష్పాలతో, దీపాలతో అలంకరించబడి ఆకర్షణీయంగా శోభిల్లింది. ఉదయం నుంచే భక్తులు ఆలయంలో సేనకోలు, అమ్మవారి అలంకరణ, విశేష పూజలతో ఉత్సవం ప్రారంభమైంది. గ్రామ పెద్దలు, యువత, మహిళలు అందరూ ఒక్కటై ఈ ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

ఇంటింటికీ బలి సమర్పణ

ఈ తిరుణాళలో అత్యంత ముఖ్యమైన ఆచారం గ్రామంలోని ప్రతి కుటుంబం తమ ఇంటి తరపున ఒక మేకపోతును అమ్మవారికి బలిగా సమర్పించడం. ఈ సాంప్రదాయం గ్రామంలో సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఈ బలి సమర్పణ ద్వారా గ్రామంలో సుఖశాంతులు, సమృద్ధి నెలకొంటాయని భక్తుల విశ్వాసం. ఈ ఆచారం గ్రామస్తుల ఐక్యతను, భక్తిని ప్రతిబింబిస్తుంది.

కోలాహలంగా సంబరాలు

తిరుణాళ సందర్భంగా గ్రామం ఆనందోత్సాహాలతో నిండిపోయింది. ఆలయం చుట్టూ జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక కళాకారుల జానపద నృత్యాలు, భక్తి గీతాలు ఉత్సవానికి మరింత శోభను చేకూర్చాయి. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

గ్రామస్తుల భావనలు

"అంకాలమ్మ తిరుణాళ మా గ్రామానికి గుండెకాయ లాంటిది. ఈ ఉత్సవం కోసం మేమంతా ఏళ్ల తరబడి ఎదురుచూస్తాం. అమ్మవారి ఆశీస్సులతో మా గ్రామం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉంటుంది," అని గ్రామస్తుల్లో ఒకరైన రామయ్య తెలిపారు. యువత కూడా ఈ సాంప్రదాయ ఉత్సవంలో చురుకుగా పాల్గొనడం గమనార్హం.

పర్యాటక ఆకర్షణగా తిరువెంగళపురం

తిరువెంగళపురం గ్రామం, పోరుమామిళ్ల మండలంలో సాంప్రదాయ, సాంస్కృతిక విలువలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం. అంకాలమ్మ తిరుణాళ సందర్భంగా ఈ గ్రామం భక్తులతో, పర్యాటకులతో కళకళలాడుతుంది. ఈ ఉత్సవం స్థానిక సంస్కృతిని, ఆచారాలను ప్రపంచానికి చాటిచెప్పే అవకాశంగా నిలుస్తుంది.

ముగింపు

తిరువెంగళపురంలో జరిగిన అంకాలమ్మ తిరుణాళ వేడుకలు గ్రామస్తుల భక్తి, సాంప్రదాయ ఆచారాలు, సామూహిక ఐక్యతకు అద్దం పట్టాయి. అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో సుఖసంతోషాలు, సమృద్ధి నెలకొంటాయని భక్తులు ఆశిస్తున్నారు. ఈ తిరుణాళం రాబోయే ఏళ్లలో మరింత వైభవంగా జరగాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

వైభవంగా ఛైర్మెన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి పుట్టిన రోజు వేడుకలు, వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం రాజ్ కన్వెన్షన్ కళ్యాణ్ మండపం ముందు అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. తిరుపతి తిరుమల దేవస్థానం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కార్యక్రమాలు కొనసాగాయి. కల కాలం దంపతులు ఇద్దరూ మరియు తనయులు ముక్కా విశాల్ రెడ్డి, సతీమణి రిషక రెడ్డి, సాయివికాస్ రెడ్డి సతీమణి శిరీష రెడ్డి ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో సంతోషంగా జీవితం కొనసాగాలని భక్తిశ్రద్ధలతో వేదపండితులు ఆశీర్వచనాలతో దీవించారు. కుటుంబ సభ్యులు, బంధువుల, స్నేహితుల, అబిమానుల మధ్య ఉత్సాహ భరిత వాతావరణంలో జన్మదిన వేడుకలు, వివాహ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, సింగమాల రఘునాధరెడ్డి, తనయులు విశ్వనాథ్ రెడ్డి, మహెంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పిఎస్ వేణు, తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి, పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్ వెంకటేష్, కల్లా చలపతి, గునిపాటి చెన్నరాయుడు, గజ్జల రమణారెడ్డి, పోతు రాజు నవీన్, నార్జాల హేమరాజ్, యామల సిద్దేశ్వర, పొన్నాటి వాసుదేవరెడ్డి, మలిశెట్టి మురళీధర్ గౌడ్, వేమన సుబ్రమణ్యం నాయుడు, తిరుపతి శేఖర్, కొలవల సుబ్బరామిరెడ్డి, హస్తి చంద్రశేఖర్ రాజు, సంజీవ్ గాంధీనాయుడు, నేలపాటి రామ చంద్ర నాయుడు, కావటూరు రవీంద్రనా యుడు, గంగరాజు పుష్పలత, సూరపురాజు శ్రీధర్ రాజు, గుత్తి నరసింహులు, మునిపెం చల్ రెడ్డి, పులపత్తూరు రామసుబ్బారెడ్డి, జయప్రకాష్ నారాయణవర్మ, తోట శ్రీనివా సులు తదితరులు పూలబొకి లు అందజేసి, శాలువా కప్పి పూలమాలవేసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎంతో ఉన్నత సాయికి ఎదగాలి

- ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-సుండుపల్లి: వీరబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ లో మంచి మార్కులతో ర్యాంకు సాధించిన దేరంగుల శిల్పాను ఎంపీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి శిల్పాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని అదేవిధంగా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. వీరబల్లె మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్ లక్ష్మి కుమార్తె ఇంటర్మీడియట్ లో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించిన సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తో పాటు ఎంపీడీవో నూర్జహాన్ కార్యాలయ సిబ్బంది శిల్ప కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా ఎన్టీఏ నీట్ -2025 పరీక్ష

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి
- 2311 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాల్లో ఎన్టీఏ నీట్ -2025 పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప, ప్రొద్దుటూరు లోని మొత్తం 8 పరీక్షా కేంద్రాల్లో 2371 మంది విద్యార్థులు ఎన్రోల్ చేసుకోగా, 2311 మంది హాజరయ్యారని, 60 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారు. కడప నగర పరిధిలోని ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నాగరాజు పేట, ప్రభుత్వ జూనియర్ కళాశాల, (గర్ల్స్), మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, ఎంసిహెచ్ ఎస్ మెయిన్స్, అన్నమయ్య సర్కిల్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, వైఆర్ జెడ్పిహెచ్ స్కూల్ (గర్ల్స్)..ఆరు పరీక్ష కేంద్రాల్లో ఎన్రోల్ చేసుకున్న 1839 విద్యార్థుల్లో 1788 మంది హాజరు కాగా, 51 మంది ఆబ్సెంట్ అయ్యారు. ప్రొద్దుటూరు పరిధిలో అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్, (మెయిన్), వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగి వేమన యూనివర్సిటీ..రెండు కేంద్రాల్లో ఎన్రోల్ చేసుకున్న 532 మంది విద్యార్థుల్లో 523 మంది హాజరు కాగా 09 మంది ఆబ్సెంట్ అయ్యారు.

రోళ్లమడుగు.. మోక్షం ఎప్పుడు..?

- నివేదికలకే పరిమితమైన మంచినీటి పథకం
- అర్థాంతరంగా ఆగిన పథకానికి 7 సంవత్సరాల పూర్తి
- మంచినీటి కోసం మండల ప్రజలు ఎదురు చూపులు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల ప్రజల శాశ్వత దాహార్తి తీర్చేందుకు రోళ్లమడుగు నీటి పథకం కోసం 56 కోట్లతో ఎంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి టీడీపీ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, అప్పటి ఎమ్మెల్యే 2018 సంవత్సరంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే 7సంవత్సరాలనుండి పూర్తి అవ్వక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, రోళ్లమడుగు మంచినీటి పథకం తిరిగి 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రచార ఆర్భాటంలో భాగంగా రోళ్లమడుగు మంచినీటి పథకం, రాయచోటి, సుండుపల్లె, రాయవరం, పింఛా, డబుల్ రోడ్డు, ఝరీకోన ప్రాజెక్ట్, నుండి సాగునీటి కాలువలు, పూర్తవ్వాలంటే మళ్లీ జగనన్న అధికారంలోకి రావాలి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిధులు తీసుకొస్తామని చెప్పి తర్వాత ఆ ఊసే ఎత్తుకోలేదు. గత ప్రభుత్వంలో బిల్లులు ఆగిపోవడంతో గుత్తేదారులు చేసేదేమీ లేక పనులను వాయిదా వేశారు. దీంతో పాటుగా అంచనాలు మారడంతో 96 కోట్ల పైచిలుకు పెంచి ప్రతిపాదనలు పంపారు. పంపిన ఫలితం లేకుండా పోయింది. సంవత్సరాల పాటు పనులు నిలిచిపోయాయి. అయితే మండల ప్రజలు ఎదురుచూపులు మాత్రం ఆగలేదు. ఫలితంగా ఇప్పటికీ అది పూర్తి కాకపోవడం గమనార్హం. రోళ్లమడుగు మంచినీటి పథకం అంచనా ప్రకారం అన్ని పల్లెలకు నీటి సరఫరా చేయాలన్నది లక్ష్యంగా ప్రభుత్వ యోచన. ఇప్పటి వరకు బుడుగుంటపల్లె సమీపంలోని బాహుదానదిలో బావుల నిర్మాణం పూర్తి అయింది. ఫుట్‌వేర్ వంతెన సానిపాయి ఘాట్ నుండి నీటి సంపు నిర్మాణాలు పూర్తి అయి, మడితాడు పంచాయతీ వానరాచపల్లె బిడికి వరకు పైపులైన్ నిర్మాణం కూడా పూర్తయింది. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం చొరవతో ప్రజాప్రతినిధులు, అధికారులు, పనులను ప్రారంభిస్తే మండలంలోని పల్లెలకు శాశ్వత దాహార్తి తీరుతుందని మండల వాసులు కోరుతున్నారు. తాగునీటి కోసం ప్రతిసారీ వేసవికాలంలో ఇబ్బందులు తప్పడం లేదని మండల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం కోసం రోళ్లమడుగు మంచినీటి పథకం పనులను శరవేగంగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చింతచెట్టు చిగురు చూడు

విశాలాంధ్ర-పులివెందుల: చింత చిగురును చూస్తే చింతచెట్టు చిగురు చూడు చిన్నదాన్ని పొగ రుచూడు అన్న పాట గుర్తొస్తుంది. చింతా కును తెలిగ్గా తీసుకు న్నారంటే పొర బాటే, దీని వల్ల బహుళ ప్ర యోజనాలను సిద్ధి స్తాయి. సహజ సిద్ధంగా పోషకాహార పదా ర్థాలు లభించే చెట్లలో చింతచెట్టు ఒకటి. వేసవిలో కురిసే చినుకులకు అవి చిగుర్లు వేస్తాయి. ఈ చిగుర్లను కొంత మం ది వ్యాపారంగా మార్చుకుని కొంత వరకు ఉపాధి పొందుతారు. గతంలో చింతచిగురు కు కొలబద్ద అంటూ లేదు. ప్రస్తుతం తూ కాల ద్వారా వ్యాపారులు చింతాకును విక్ర యిస్తున్నారు. నిత్యావసరం కాకపోయినా సగటు మనిషి ఆరోగ్యానికి ఎంతో దోహద పడుతుంది. వేసవిలో చింతచిగురుతో చేసిన వంట కాలనే ఆరగిస్తారు. అలాగే చింతాకు ను ఎండబెట్టుకుని తర్వాత వేపుడుకు వినియో గిస్తారు. ఇక చింతకాయలు కూడా ఉపయోగపడతాయి. చింతకాయలతో పచ్చ డి (గుజ్జురు మిండి) చేసుకుంటారు. ఈ పచ్చడిని నిల్వ చేసుకునే అవకాశం కూడా ఉంది. ఊరుగాయల లాగే జాడీలలో భద్రప రస్తారు. ఇక చింతపండును కూడా కూర లల్లో వినియోగిస్తారు. టమోటాల ధరలు ఆకాశాన్ని తాకినప్పుడు లేదా అవి కొరత ఏర్పడిన నేపధ్యంలో ప్రత్యా మ్నాయంగా చింతపండును విని యోగిస్తారు. అలాగే చింతచెట్టు నుంచి వ్యవసాయానికి ఉపయోగపడే కొన్ని పరికరాలను కూడా తయారు చేస్తారు. వేసవిలో కొంత మంది యువ తులు చిగురును విక్రయిస్తారు. విక్రయించిన సొమ్ముతో వారికి ఏడాది పొడవునా ఉపయోగపడే బొట్టుబిల్లలు, కాటుక, రిబ్బన్లు వంటి అలంకార సామాగ్రిని సమకూర్చు కుంటారు. ఆ మాత్రం ఖర్చు తల్లిదండ్రుల మీద భారం పడకూడదనే యువతుల అభిప్రాయం. జిల్లా సరిహద్దు ప్రాంతం సత్యసాయి జిల్లా పరిధిలోని కుర్లి, బట్రేపల్లి, సిద్దుగురుపల్లి, బి కొత్తపల్లి గ్రామాలలో చింత వనాలు ఉన్నాయి. కాలగమనంలో రెండేళ్ల క్రితం తెగుళ్లు సోకడంతో అవి నిట్టనిలువునా ఎండిపోయి ఉపయోగంలే కుండా పోయాయి. దీంతో చింత చిగురు ధరలు ఆకాశన్నంటుతున్నాయి. చింత చిగురు ధర అమాంతం పెరిగి ఆహార ప్రియులను కలవరపెడుతోంది. దాని రేటు మటన్ ధరతో పోటీ పడుతుండడంతో సామాన్యులు, పేదలు, మధ్య తరగతి ప్రజలు కొనగోలుకు జంకుతున్నారు. చింత చిగురు కూరలు ఈసారి కుదరకపోవచ్చని నిట్టూరుస్తున్నారు. పెద్దపెద్ద నగరాలల్లో చింత చిగురు మార్కెట్లో రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది. రోజు రోజుకీ చింత చిగురు పసిడి ధరలాగా పైకి ఎగబాకుతుందే తప్ప కిందకు దిగిరావడం లేదు. భాగ్యనగరంలో శని, ఆదివారాల్లో జరిగే వారాంతపు సంతల్లో కిలో చింతచిగురు రూ.650 పలికింది. కానీ, ఈ ధర రూ.800 చేరుకుంది. అంత ధర పెట్టి కొనుగోలు చేయకలేక చాలామంది వినియోగదారులు వెనక్కి వెళుతున్నారు. ఎన్నో ప్రయోజనాలున్న చింతచెట్ల పెంపకం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అలుపెరగని పోరాట యోధుడు కామ్రేడ్ పొన్నతోట

విశాలాంధ్ర-పులివెందుల: కామ్రేడ్ పొన్నతో ట వెంకటరెడ్డి అలుపెరగని పోరాట యోధు డని జెడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియా డారు. సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడురు గ్రామంలో కామ్రేడ్ వెంకటరెడ్డి వ ర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎందరో అతిరథ మహారథులను జాతి కందించిన కడప జిల్లా సింహాద్రిపురం మం డలం అంకాలమ్మ గూడూరు గ్రామంలో జన్మించిన పొన్నతోట వెంకటరెడ్డి నిస్వార్థ ప్రజా సేవకుడు తెల్ల దొరల కాలంలోనే ఉపాధ్యాయ, చేనేత కార్మిక, రైతు,రైతు కూలీ, మహిళా, బండ్ల కార్మిక తదితర సంఘాలను నిర్మించి, నాటి రైతాంగ సమస్యల పరిష్కారం కృషి చేశారన్నారు. కృష్ణా, తుంగభద్ర జలా ల కోసం మొదట కరపత్రం వేయడమే గాక ప్రజాలాంధోళనలు నిర్వహించారని తెలిపా రు. ఐక్య కార్యాచరణ ప్రధాన కార్యదర్శిగా ప్రాజెక్టుల మహాసభలను సింహాద్రిపురం , పులివెందుల మొదలైన చోట్లు ఏర్పాటు చేసి ప్రజలను కార్యోన్ముఖులను చేశారని జీవితం తమ అలుపెరుగని పోరాటం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పొన్నతోట వెంకటరెడ్డి ప్రజల హృదయాలల్లో చిరస్థాయి గా నిలిచారని శ్లాఘించారు. ఈ సందర్భం గా ఈ సంవత్సరం 10వ తరగతిలో మొదటి మార్కులు సాధించిన అంకాలమ్మ గూడూరు హైస్కూల్ విద్యార్థులు గంగా మహేశ్వరికి వేయి రూపాయలు, రెండవ స్థానంలో నిలి చిన చరణ్‌కు రూ.500లు చొప్పున జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత పొన్న తోట గంగా ధర్ రెడ్డి ప్రోత్సాహక బహుమానంగా అంద చేశారు. కార్యక్రమంలో అంకాలమ్మ గుడి దేవస్థానం చైర్మన్ సోమకొండారెడ్డి, నక్కల పల్లి కొండా రెడ్డి, రమణ, పోస్టు శివుడు, కందుకూరు సోమిరెడ్డి, కేవీ రవి,అశోక్, రామ్మోహన్, పొన్న తోట గంగాధర్,ప్రసాద్, అజయ్, సరళ, రఘు, జె.వి.వి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న పెద్ద ఎత్తున దళితులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

టైల్స్ వర్కర్స్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

- అందరి సహకారంతో యూనియన్‌ను బలోపితం చేస్తాం
- టైల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జమాల్ భాష

విశాలాంధ్ర-రాజంపేట: టైల్స్ వర్కర్స్ కార్మికుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేయ డమే తన లక్ష్యమని రాజం పేట టైల్స్ వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు షేక్ జమాల్ బాషా అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాజంపేట పట్టణంలో ఉన్నటు వంటి టైల్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు అందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమాన పనికి సమాన కూలి అన్నట్లుగా కష్టపడి పని చేస్తున్న ప్రతి కార్మికు డు అభివృద్ధి చెందాలన్నారు. అందరం కలిసి ఒక తాటిపైకి వచ్చి యూనియన్ ఏర్పర చుకున్నామన్నారు. రానున్న రోజుల్లో కూడా అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసు కొని ముందుకు సాగుదాం అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ధరలు పెంచ కుండా పనులను చేస్తున్నామన్నారు. దీనిపై సమగ్రంగా కమిటీ సభ్యులతో చర్చించి సభ్యుల అభిప్రాయాల మేరకే రేట్లు పెంచు కుందాం అన్నారు. దేశంలోనే అతిపెద్ద యూ నియన్ అయినటువంటి ఏఐటీయూసీ అను బంధ సంస్థలు మా యూనియన్ ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. కార్మికులకు ఎలాంటి కష్టాలు వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తా అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుం డి రాజంపేట పట్టణంలో టైల్స్ వర్కర్స్ యూ నియన్ లేకపోవడంతో అనేక రకాలుగా వెను కబాటుతనానికి గురి కావడం జరిగింది అ న్నారు. ఇటువంటి నేపథ్యంలో మన యూని యన్ ద్వారా ధరల పట్టికను నిర్ణయించి దా ని ప్రకారమే పనిచేయాలని కార్మికులకు తెలి యజేస్తామన్నారు. టైల్స్ వర్కర్స్ అభివృద్ధికి వ్యాపారులతో పాటు ప్రజలు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఘనంగా భగీరధుడి జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప ట్టణంలో భగీరథ సగర సంఘం (ఉప్పర) ఆధ్వర్యంలో ఆదివారం భగీరధుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా పట్టణ పరిధిలోని శ్రీ ప్రసన్న ఆం జనేయ స్వామి (పాత మార్కెట్) ఆలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం భగీరధుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగీరథుడి జీవిత సంగ్రహ చరి త్ర వివరించారు. ప్రతి ఒక్కరూ భగీరధుడి ఆశయాలకు పునరంకితము కావాలని సగ ర సంగం నాయకులు కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సగర సంఘం ప్రెసిడెంట్ ధర్మవరపు ఓబులేసు, వర్కింగ్ ప్రెసిడెంట్ పప్పూరు ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి పూజన బోయిన నాగేశ్వరరావు, కోశాధికారి బ్రహ్మయ్య, జాయింట్ సెక్రటరీ నాగేంద్ర బోస్ తదితరులు పాల్గొన్నారు.

కోదండరామ స్వామి దేవాలయానికి భూమి పూజ

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు మండలం ముద్దిరెడ్డిపల్లె గ్రామం నందు శ్రీ శ్రీశ్రీ కోదండరామ స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అనంతరం ప్రజలకు మంచి నీటిని అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించటం జరిగింది. కార్యక్రమంలో టిడిపి నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేలు పట్టణంలోని సీ పీఐ కార్యాలయ నందు ఏఐవైఎఫ్ పట్టణ సమి తి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పె ద్దుళ్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దాదాపు 12సంవత్సరాలు పైబడి అధికారంలో ఉన్నా అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశంలో యువతకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి తన మిత్రులైన అంబానీ అదానిలకు ఈ దే శంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేట్ కార్పొ రేట్ ఆస్తులన్నీ కట్టబెడుతున్నారని మండిప డ్డారు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగు దేశం జనసేన బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 38 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చి ఎనిమి ది నెలలు గడుస్తున్న దాని ఊసే ఎత్తలేదని, మరోపక్క నిరుద్యోగులందరికి నిరుద్యోగ భృతి ఇస్తామని, యువతకు ఎన్నికలలో ఇచ్చిన హా మీలను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాల ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు భగత్ సింగ్ నేషనల్ ఎంప్లా యిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన పట్టణ సమితి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నవీన్ రాయల్, ఏఐవైఎఫ్ నాయకులు లోకేష్, జోష్, మల్లేష్, వరకుమార్, దినేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి క్యాడెట్లకు రహదారి భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కడప నగరం లోని తెలుగు గంగ కాలనీలో 30ఆంధ్ర బెటా లియన్ ఎన్.సి.సి కమాండింగ్ అధికారి కల్న ల్. సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో జర గుతున్న కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ లో భాగంగా ఆదివారం రహదారి భద్రత నియమాలపై ఎన్.సి.సి క్యాడెట్లకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కడప ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జావిద్ మాట్లాడుతూ హెల్మెట్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని అన్నారు. రహదారి సూచికలు, నియమాలపై ప్రతి ఒక్కరు అవగా హన కలిగి ఉండాలని తద్వారా జరగబోయే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులకు, తమ చుట్టూ ఉన్నవారికి రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ గ్రూప్ కెప్టెన్ ఆర్.జె. ఆత్రే, ఎన్.సి.సి అధికారులు కెప్టెన్. డాక్టర్. నీలయ్య, శివరాం, వసుపుల రాజశేఖర్, జగదీష్, సురేంద్ర నాయక్ పరేడ్ శిక్షణ అధికారులు సుబేదార్ మేజర్ అనిల్ కుమార్, రూపేంద్రజిత్ సింగ్, సీఎల్ రెడ్డి, కొండారెడ్డి, గర్ల్ క్యాడెట్ ఇన్స్ట్రక్టర్ మిశ్రా ఆఫీస్ సిబ్బంది సూపరిండెంట్ దేవిడ్, ఉమా, మల్లేశ్వరి, శివప్రసాద్, రాజగోపాల్ రెడ్డి, ఎన్‌సిసి సీనియర్ క్యాడెట్లు మల్లికార్జున్, ఆనంది మొదలగువారు పాల్గొన్నారు.

చదువుతోనే మంచి భవిష్యత్తు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: విద్యార్థులు చక్కగా చదువుకుంటేనే వాళ్లకు మంచి భవి ష్యత్తు ఉంటుందని, కష్టాలనైనా, కన్నీళ్లనైనా కడతేర్చేది చదువు ఒక్కటేనని జనవిజ్ఞాన వేది క జిల్లా అధ్యక్షులు సమీర్‌బాష తెలిపారు. కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా 6వ రోజున గ్రంథాల య సెక్రెటరీ అమీరుద్దీన్ పర్యవేక్షణలో వి ద్యార్థులకు పాటలు,యోగా, డ్యాన్స్ విషయా ల మీద తరగతులు నిర్వహించారు. జన వి జ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష ఈ కార్యక్రమంలో పాల్గొని చదువు యొక్క ప్రా ధాన్యతను వివరిస్తూ చదువుకోవడం వల్ల జ్ఞానం కలుగుతుందని, జ్ఞానం వల్ల లక్ష్య సా ధన దిశగా ముందుకు వెళ్లి గమ్యాన్ని చేరు కోవచ్చు అని పాట రూపంలో పాడి వినిపిం చారు. బడి అంటే జైలు అనే భయాన్ని వదిలి బడి అంటే అమ్మ ఒడిగా భావించి ప్రతి ఒక్క రూ పాఠశాలకు వెళ్లి బాగా చదువు కోవాల ని, అంబేద్కర్ చక్కగా చదువుకొని గొప్పవారై నారని, భారత రాజ్యాంగాన్ని రాసి బాబా సా హెబ్ అయ్యారని తెలిపారు. ఫిజికల్ ఎడ్యుకే షన్ టీచర్ భారతి యోగా భ్యాసము, ఆసనా లు ఎలా వేయాలి? అవి వేసేటప్పుడు ఎలాం టి జాగ్రత్తలు పాటించాలి అనే విషయాల మీద విద్యార్థులకు అవగా హన కల్పించారు. డాన్స్ టీచర్ వర్షిని విద్యా ర్థులకు డ్యాన్స్‌లోని మెలకువలు నేర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎలిసెట్టి పవన్, లైబ్రేరియన్స్ సుబ్రహ్మణ్యం, సురేష్, జేమ్స్ సుబ్బమ్మ, రమణ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.